# టపాసుల బుట్ట

## 1

దీపావళి దగ్గర పడుతున్నది, కుర్రకారు తాము తయారు చేయగలిగిన టపాసులు చేయటం మొదలెట్టారు, తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ వుత్సాహంతో సాయపడతారు, బజార్లో పాళ్ళే విడి విడిగా పొట్లాలుగా అమ్ముతారు, కురుపాం మార్కెట్‌వద్ద వున్న చిన్నకొట్లలో లభిస్తాయి, పాళ్ళు యెలా కలపాలీ అచ్చు వేయించి కరపత్రాలు పంచిపెట్టిస్తారు వ్యాపారులు, సురేకారం గంధకం, బొగ్గుపొడి, మెగ్నీషియం తుక్కు, ఆముదం సీసా అమ్ముతారు, కాగితపు గొట్టాలూ అమ్ముతారు, శివుని గుడివద్ద కుమ్మరులు ప్రమిదలు, చిచ్చుబుడ్లు చిన్నా పెద్దా పిచ్చికలు అమ్ముతారు, నూరు కొంటే అయిదు కొసరిస్తారు, చిచ్చుబుడ్లు రెండు రకాలు, కాకరపూలు చిమ్మేవి వెన్నముద్దలు ముత్యాలు చిమ్మేవి, అలాగే మతాబులు ముత్యాల మతాబాలూ, కాకర పూల మతాబాలు, రంగు మతాబాలూ అన్నీ చేయలేరు, తీగలు, అగ్గిపుల్లలు, కప్పగంతులు, పాంమందు, ఆవాయి చువ్వలు జిల్లీలు, తూటాలు, తాటాకు టపాకాయలు, సీమటపా కాయలు, కాండిల్స్, యాటంబాంబు, ధరణాలు శౌరీలు చేయ లేము, అదొక వృత్తి కళ, ఓర్పు కావాలి, అలవాటుండాలి, పొడిసున్నం, ఇసుక, బంకమన్ను లేదా రాగిడిమన్ను అడుగున కూరేందుకు కావాలి, తన్ని తన్ని పేలుతాయి, కాగితాలు, రంగుకాగితాలు, తాటాకు టపాకాయలకు ఆకులు తయారయాక యెండబెట్టాలి, భూచక్రాలు, విష్ణుచక్రాలు మరీ కష్టం, దమ్ము అనుతాయి.

కామేశం చిచ్చుబుడ్ల అడుగుగట్టి బంకమన్ను పెట్టికాగి తంతో మూసి యెండలో పెడుతున్నాడు.

వాళ్ళల్లే ఓటపాసుల బుట్టరా కామేశం, అమావాస్యకి పున్నానికీ పేలుతూ వుంటుంది అని నవ్వాడు.

నేనూచూశా చిన్న పిల్లలు సీమటపాకాయలల్లే యెగి రెతూ అరుస్తుంటే, పెద్దవాళ్లు చిచ్చు బెడ్లలాగా తాటాకుటపా కాయుల లాగా, యాటంబాంబులాగా జుస్వంటో లేస్తారు. చిన్న కారణం చిన్న నిప్పురవ్వలాగా చాలుపేలటానికి బుట్టలో వన్నీ పేలుతాయి శిఖలు పట్టుకునేపరకు గొంతు పెరుగుతూనే వుంటుంది.

నిగ్రహమూ లేదు, ఉద్రేకమూ, ఉన్మాదమూ వున్నాయి అన్నాడు గోపాల్ ఇంటర్ ఫస్టుక్లాసొచ్చి బియస్సీలో అడుగుంచాడు.

అందతా ఒక కుటుంబమే అన్నాడు రామేశం

అన్నదమ్ములు, అప్పచెల్లెళ్లు, బావమరుదులు మేనల్లుళ్లు, మేనగోడళ్ళు యింకా దాయాదులు వున్నారు అన్నాడు రాజగోపాల్ ఇంటర్ఫైనల్పు వ్రాయాలి,

ఓక్కోసారి డెస్పరేట్ అయి రెచ్చిపోయి గొంతుచించుకుని కలేబడతాంగూడాను బియె చదువుతున్న సింగ్ అన్నాడు

లోపల్లోపల రగిలిపోతూ, మందుకూరివున్న టపాసులాగా వుంటాము చిన్న నిప్పురవ్వచాలు పేలటానికి అన్నాడు అనుభవశాలి రఘు,

అక్క అలితాంబ వచ్చింది.

తమ్ముడూ! ఇదుగో బొగ్గునూరి జల్లించియెండ బెట్టి తెచ్చాను కలిపేసుకోవచ్చు.

చెల్లెలు కమల వచ్చింది అన్నాయ! సూరేకారం నూరి జల్లించి యెండ బెట్టి తెచ్చాము ఉప్పు టీబిల్‌పాల్ట్‌కావాలా. మైదా పుడక బెట్టిచల్లారాచ్చను.

థాంక్యూ సిస్టర్స్, ఇవాళే కలిపెస్తాము గొట్టాలు చేసేస్తాము కూరుదురుగాని. అంటున్నాడు రామేశం

కేకలూ గోలా వినబడుతూ పెద్దవైనై.

అక్కా! చూసివస్తాం ఈచిచ్చుబుడ్లు చిన్నాపెద్దా యెండలోపెట్టుండి చూసివస్తాం అనిలేచారు.

ఇంటి ముందుగుంపు కంటబడింది. మెడలు రిక్కించి ఒకరిమీదికి ఒకరు వంగిచూస్తున్నారు జనులు తమ్ముడుగాబోలు నేలలమీదున్నాడు. తన్నులు తిన్నట్టున్నాడు మోహం మీద చిన్న చిన్న గాయాలూ. కళ్లుయెర్రగా వున్నాయి నీళ్లు కూడా వస్తున్నాయి అన్నగాబోలు వంటి మీద చొక్కాలేదు మాసిన పాతధోవతి కట్టుకూన్నాడు ఉరుముతున్నాడు.

ఉంటా, చవటా! పిరికీ! తెంపీ! వెదవా? నాస్టూడెంట్నయిస్తే మాత్రం, తీసికోండి అని పాధేయ పూర్వకముగా అడిగితే మాత్రం నేలమీదుంచితే మాత్రం మవ్వాస్వయం పాకం యెందుకుతీసుకున్నావు? నిన్నెవడు తీసుకోమన్నాడు నాకెంత అవమానం నేను విద్యను అమ్ముకోటం లేదు కూళలకిచ్చి

అప్పుడుపు కూడు భుజించను. అణగద్రొక్కబడినవారిని విద్య నేర్పి పైకితెస్తున్నాను విద్యావ్యాప్తి చేస్తూ సరస్వతీదేవి నారాధిస్తున్నాను అని కొట్టబోతే లాగేశారు జనులు.

అదంతా సరే, భుక్తి గడవటమెట్లా, కట్టుకోను గుడ్డలేవీ? నేను సంపాయించేదంతా మేసేస్తు దీమల్ని పైకి తేవాలా? వేరే వుండి వుద్ధరించుకోలేవూ? లేచాడు.

నువ్వెట్లా చస్తే యెవడిక్కావాలోయ్! ముష్టి వుద్యోగం నువ్వు జిల్లా జడ్జీ చేస్తున్నావా? ఓనాడు నువ్వూ చదువుతున్నానని మిషపెట్టి అప్పా బావా సొమ్ము తీరికూచుని తినలేదూ? ఆనాడు బాధగా లేదా యేమి? ట్యూషవన్నా చూసుకున్నావా? ఇంటిపనన్నా అందుకున్నావా? నేడు నేను మేస్తున్నట్లు తోచిందా? అని దూకబోయాడు, లోపలికి దూరిన కామేశం రామేశం బలంగా పట్టుకున్నారు.

ఇవాళ వాడి అంతు చూస్తా, యేమనుకుంటున్నాడో! అని శక్తి కొద్దీ అవ్వాయి చువ్వలాగా యెగిరి తమ్ముడి జుట్టు పట్టుకోవాలనుకున్నాడు గానీ, ఉక్కు కడ్డీల్లా వున్న కామేశం రామేశం లొక్కెళ్ళి షెడ్లోపెట్టి తాళంవేసి తాళం చెవి జేబులో వేసుకుని వచ్చారు.

ప్రమాదవశాత్తూ స్టౌ అంటుకున్నట్టు చిచ్చుబుడ్డీ మందును పైకి తన్నటం మానేసి పొగలు కక్కుతూ గిరగిరా తిరుగుతున్నట్టూ దక్షిణవేపు గదిలోంచి పొలికేకలూ, పెడబొబ్బలూ వినిపించినై, కామేశం నవ్వుతూ అన్నాడు, తూటా అంటుకున్నాయోయ్ రామేశం.

జిల్లీలై వుంటాయి, అడగొంతుకలవి, రారా అని లాక్కె ళ్ళాడు.

పెద్దగదిలో తల్లీకూతురూ, గొంతు వాల్యూమ్ హెచ్చించి కళ్ళు పెద్దవిచేసి, మూతులు విరుస్తు, వళ్ళు పటపటలాడిస్తు చేతులు ధాటీగా ఆడిస్తు చీరలూడిపోతున్నా, గుండె మీది ముసుగు జారిపోతున్నా బుసలుకొడుతూ కనిపించారు, తుస్ మంటూ తారాజువ్వ యెగిరినట్టున్నది.

నువ్వటే నాకు ముష్టి పెట్టేది మతిలేనిదానా, తెలివితక్కు వగా అంతా కోల్పోయి, నా పాలబడితే కడుపుతీపి చావక, పెట్టుబడి పెట్టి, కోర్టుచుట్టూ తిరిగి తిరిగి, దొంగలాయర్ని దొంగ తనాన్ని గూడా పట్టుకున్నదాన్ని నేను, యేమిటీ కూస్తు న్నావూ? నీ నోరు బడ, దావా గెలిచి ఆస్తి నీకు చెందేట్టు చేస్తే యేదీ విశ్వాసం, ఆ డబ్బంతా పప్పుబెల్లాలకింద ఖర్చు చేస్తు, చూసిందల్లా కొంటూ, అడిగినవారికల్లా యిస్తు రవికలగుడ్డలు గుడ్డలు కొనిపెడుతూ, పదిరూపాయలు నా చేతులో పెడతావూ? యెవరనుకుంటున్నావే మతిభ్రష్టా, గొప్ప వ్యవహర్తనేక! న్యాయాధిపతికే సలహా యిచ్చా, మందబుద్ధీ! మగడిని తీసుకు బోయే రోగం వచ్చిందని తెలిశాక, వున్న స్థిరాస్తి చరాస్తి నీ పేర పెట్టించుకోవద్దూ? తెలివి తేటలేవీ సిగ్గులేని మొహానికి నవ్వే శృంగారమని ఇహిహీ అనగానే సరా, డబ్బున్నవాడిని పట్టావా? అని కొట్టబోయింది.

నువ్వు పట్టావా? నీ గుండూ నువ్వూ, ఆ కలప అడితీలో పనిచేసే గుమాస్తాకి ముప్పంకాయ కూర నువ్వు వేసి పెట్టట మెందుకూ? అని వెక్కిరించింది కూతురు.

దాంతో తాటాకు టపాకాయలు ముట్టించి విసురుతున్నట్టు చప్పుళ్ళు బయలుదేరాయి, అదొక మాస్ హిస్టీరియా తక్కిన వాళ్ళంతా యథాశక్తి తండ్రులనూ, తల్లులనూ వెక్కిరిస్తు దూషిస్తు ఫైటింగ్ సీన్ వేశారు, సినిమాలు చూసేదందుకేగా.

దొడ్లో బావిదగ్గర స్త్రీలు నోరు చిత్ర విచిత్రంగా తిప్పుతూ చేతులతో విన్యాసాలు చూపుతున్నారు.

పనివాళ్ళేమీ తీసిపోలేదు, యజమానురాలిమీద కలేబడ లేదుగానీ అనాలనుకున్న వన్నీ వాడుకభాషలో అనేస్తు యీస డించి కొడుతున్నారు.

టపాసులింకా అడుగున వున్నట్టు, అవి గూడా అంటు కున్నట్టు దమ్మని పేలలేక పేలలేక పేలుతున్నట్టు వృద్ధురాలు హీనస్వరంతో అరుస్తున్నది, యెదురుగా మరో వృద్ధ స్త్రీ తోడు కోడలూ సమయంకోసం చూస్తు కళ్ళార్పుతున్నది.

నువ్వు కాదుటే కొడుకు పెళ్ళి ఆపేసిందీ, ఒంటెడు నగలు లేకపోతేనేం లక్ష్మిలాంటి అమ్మాయి అది, అని దెప్పుతూ చెయ్యి మొహాన ఆడించింది, నేటికి నన్ను తప్పుపట్ట వచ్చావే, కైకమ్మలాగా పట్టు విడవ్వు.

నువ్వేమీ పైనించి వూడిపడలేదు, తల్లి గర్భానే జన్మిం చావు, నీ తల్లి రహస్యంగా నేర్పుగా వుండగలిగి, లౌక్యం వాడితే నువ్వు బహిరంగంగానే మరో రెండు మెట్లు యెక్కి చేతులకి పగటిపూట బేడీలు వేయించుకునే వరకూ వెళ్ళావు, నీ కొడుకు తలెత్తలేక, సంచులు విప్పిపోసి నిన్ను విడిపించి

తీయటానికే వచ్చింది యెనిమిదో కానుపు, మరి దగ్గరైపోలేదూ? తాళలేవాయేం? డబ్బు వదిల్తే మరో ఆడదందదూ, నా కూతురే గతేమిటీ, వాలాయమైందా? అది నువ్వు పిలవగానే వక్కజేరటమేమిటీ, ఓ గుద్దు వేయలేదా? నెట్టేయలేదా? బాపూ అదే అన్నారు, యెదిరించాలి, మగవెధవ నెదిరించాలి అని వల్లె వేస్తుంది అత్తగారు, థా గుటింతంలో యీకారం థా గుటింతంలో వూకారం వినబడతాయి అన్నాడల్లుడు, మామా అల్లుడు మూలనున్న కర్రలందుకున్నారు, వత్తిను టించి వదిలేసిన పెద్దసైజు సీమటపాకాయలు పేలుతున్నట్టు చప్పుడు మొదలైంది.

ఇసుక బాల్చీలతో పరుగెత్తివచ్చినట్టు పేక్షకులొచ్చారు ఫైరింజన్ గంటలాగా నవ్వుతూ యీల వేస్తున్నారు.

దొడ్లో హైస్కూల్ డ్రాపౌట్లూ మేనత్త మేనమామ పిల్లలు కలియబడి దూషించుకుంటున్నారు.

నువ్వేవరు? నాకు బోధ చేసేందుకు, నాకు తల్లీ తండ్రీ, మామ్మా తాతా పింతండ్రిలూ మేనత్తా వున్నారు, వాళ్ళు నాకు నీతి చెప్పగలవాళ్ళు, గైడ్ చేయరూ? గ్రామ మునసబు కొడుకులేగా, నీ తండ్రికి డిగ్రీ అన్నా లేదు, నా సొంతానికని యిచ్చింది నా యిష్టమొచ్చినట్టు ఖర్చు చేసుకుంటాను, సినిమా పుస్తకాలు కొంటే నీకెందుకు? క్రికెట్ ఆటవస్తువులు కొని ఆడితే నీకెందుకు, పరుగుపందేనికూడా పనికిరావు నువ్వు గున్నయేనుగులాగా, నీ తండ్రికి బానపొట్టా అని లాగి లెంపకాయ కొట్టాడు.

దాంతో తాటాకు టపాకాయలు ముట్టించి విసురుతున్నట్టు తప్పెళ్ళు బయలుదేరాయి, అదొక మాస్ హిస్టీరియా తక్కిన వాళ్ళంతా యథాశక్తి తండ్రులనూ, తల్లులనూ వెక్కిరిస్తు దూషిస్తు ఫైటింగ్ సీన్ వేశారు, సినిమాలు చూసేదందుకేగా.

దొడ్లో బావిదగ్గర స్త్రీలు నోరు చిత్రవిచిత్రంగా తిప్పుతూ చేతులతో విన్యాసాలు చూపుతున్నారు.

పనివాళ్ళేమీ తీసిపోలేదు, యజమానురాలిమీద కలేబడ లేదుగానీ అనాలనుకున్న వన్నీ వాడుకభాషలో అనేస్తు యీాస డించి కొడుతున్నారు.

టపాసులింకా అడుగున వున్నట్టు, అవి గూడా అంటు కున్నట్టు దమ్మని పేలలేక పేలలేక పేలుతున్నట్టు వృద్ధురాలు హీనస్వరంతో అరుస్తున్నది, యెదురుగా మరో వృద్ధ స్త్రీ తోడు కోడలూ సమయంకోసం చూస్తు కళ్ళార్పుతున్నది.

నువ్వు కాదుటే కొడుకు పెళ్ళి ఆపేసిందీ, ఒంటెడు నగలు లేకపోతేనేం లక్ష్మిలాంటి అమ్మాయి అది, అని దెప్పుతూ చెయ్యి మొహాన ఆడించింది, నేటికి నన్ను తప్పుపట్ట వచ్చావే, కైకమ్మలాగా పట్టు విడవ్వు.

నువ్వేమీ పైనించి వూడిపడలేదు, తల్లి గర్భానే జన్మిం చావు, నీ తల్లి రహస్యంగా నేర్పుగా వుండగలిగి, లౌక్యం వాడితే నువ్వు బహిరంగంగానే మరో రెండు మెట్లు యెక్కి చేతులకి పగటిపూట బేడీలు వేయించుకునే వరకూ వెళ్ళావు, నీ కొడుకు తలెత్తలేక, సంచులు విప్పిపోసి నిన్ను విడిపించి

తీయటానికే వచ్చింది యెనిమిదో కానుపు, మరి దగ్గరై పోలేదూ! తాళలేవాయేం? డబ్బు వది లే మరో ఆడదందదూ, నా కూతురే గతేమిటి, వాలాయమైందా? అది నువ్వు పిలవ గానే వక్క జేరటమేమిటి, ఓ గుద్దు వేయలేదా? నెట్టియలేదా? బాపూ అదే అన్నారు, యెదిరించాలి, మగవెధవ నెదిరించాలి అని వల్లె వేస్తుంది అత్తగారు, ఛా గుణింతంలో యీకారం ధా గుణింతంలో వూకారం వినబడతాయి అన్నాడల్లుడు, మామా అల్లుడు మూలనున్న కర్రలందుకున్నారు, వత్తి ను టించి వదలేసిన పెద్దసైజు సీమటపాకాయలు పేలుతున్నట్టు చప్పుడు మొదలైంది.

ఇసుక బాల్చీలతో పరుగెత్తివచ్చినట్టు పోలీసులొచ్చారు ఫైరింజన్ గంటలాగా నవ్వుతూ యీల వేస్తున్నారు.

దొడ్లో హైస్కూల్ డ్రాపౌట్లూ మేనత్త మేనమామ పిల్లలు కలియబడి దూషించుకుంటున్నారు.

నువ్వెవరు? నాకు బోధ చేసేందుకు, నాకు తల్లీ తండ్రీ, మామ్మా తాతా పింతండ్రిలూ మేనత్తా వున్నారు, వాళ్ళు నాకు నీతి చెప్పగలవాళ్ళు, గైడ్ చేయరూ? గ్రామ మునసబు కొడుకులేగా, నీ తండ్రికి డిగ్రీ అన్నా లేదు, నా సొంతానికని యిచ్చింది నా యిష్టమొచ్చినట్టు ఖర్చు చేసుకుంటాను, సినిమా పుస్తకాలు కొంటే నీకెందుకు? క్రికెట్ ఆటవస్తువులు కొని ఆడితే నీకెందుకు, పరుగుపందేనికూడా పనికిరావు నువ్వు గున్న యేనుగులాగా, నీ తండ్రికి బానపొట్టా అని లాగి లెంప కాయ కొట్టాడు.

నీ పేకాటకే, నీ తాగుడుకే వీలాలన్నీ గోవిందా! నరసా! ఇంకా యేం యెగురుడూ? నీ సెంటు వాసనా నువ్వూ! అయిదుగురాడ కూతుళ్ళకి పెళ్ళిళ్ళు చేయాలి, ఆస్తి హారతిపట్టినట్టు గాదు, చీకట్లో నా బుర్ర బద్దలుకొట్టినట్టూ గాదు, యెలా చేస్తావో చూడాలి, వృత్తి మారుస్తావేమో, ఆహాహా! తంపీలు పెట్టీ, జట్టీలు పెట్టుకునీ జుట్టు ముళ్ళువేసి సంపాయిస్తావేమో, నన్ను పిసినారి అని వాదులేసినట్టు గాదు అని వికటంగా నవ్వుతున్నాడో వయసు మళ్ళినాయన.

నిప్పు నార్పినట్టు నీళ్ళు స్నానాలకిచ్చారు. తీపికారంతో సహా తిండి తినిపించారు, తిట్లాయాసంలోంచి భుక్తాయాసంలోకి పరిస్థితి మార్చారు వృద్ధమాతలు.

రాత్రి పన్నెండింటికి పద్దు ముగిసింది.

తెల్లారి లేచి చూస్తే బోసి నోరులాగా టపాసుల బుట్టా, కాలి పేలిపడిన టపాసులంటి మనుషులూ, కుర్రకారూ కనిపించారు.

అదరా బాదరా యింత టీ తాగి పిల్లలు ట్యూషన్లకి పరుగెత్తారు, అంగవస్త్రాలు దులిపి వృద్ధులు పన్లమీద వెళ్ళారు. బెల్టులు బిగించి, బూట్లెక్కించి కొరకొరా చూస్తు, దొంగచూపులు చూస్తు వయస్సులో వున్నవారు వుద్యోగధర్మం నిర్వర్తించేందుకు వెళ్ళారు.

— (•) —